జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 20-1-2026 పేజీలు : 09

## కరీంనగర్ అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి

**- కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని మోడల్ సిటీగా..

2 లో..



## గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు

- మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై పార్టీల వ్యూహాత్మక కసరత్తు
- పార్టీ టికెట్ల కోసం పోటాపోటీగా ఆశావాహుల లాబీయింగ్



కోరుట్ల ,జనవరి 19 ప్రజాజ్యోతిః

మున్సిపల్ ఎన్నికల సమీక్ష ప్రారంభమైన నేపథ్యంలో కోరుట్ల పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఈసారి ఎన్నికల్లో ప్రయోగాలు వద్దని, గెలిచే అవకాశాలు ఉన్న గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇవ్వాలనే దిశగా ప్రధాన రాజకీయ పార్టీలు అడుగులు వేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. గత ఎన్నికల ఫలితాలు, వార్డు వారీ ఓటింగ్ సరళి, కుల సమీకరణలు, గ్రౌండ్ లెవెల్ ఫీడ్?బ్యాక్, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటూ పార్టీల అధిష్ఠానాలు అభ్యర్థుల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ఈసారి ఒక్కో వార్డు మీద ప్రత్యేక సర్వేలు, స్థానిక నేతల అభిప్రాయాలు, కార్యకర్తల సూచనలు ఆధారంగా తుది నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

మిగతా 5లో...

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రూ.1.03 కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

పెద్దపల్లిప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు

8 లో..






## సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయండి


**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మారం జనవరి19(ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రెండు సంవత్సరాలకు ఒకసారి అత్యంత...

2 లో..

# హైకోర్టు తీర్పు రాకముందే మున్సిపల్ ఎన్నికలకు కేబినెట్ ఆమోదం సమంజసం కాదు

**- బీసీ నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్**



**వేములవాడ, జనవరి 19 (ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై హైకోర్టు తీర్పు వెలువడకముందే మున్సిపల్ ఎన్నికలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పూర్తిగా అన్యాయమని బీసీ నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం పదేపదే ప్రకటించిందని, అయితే ఆ హామీని అమలు చేయకుండానే నిన్న మేడారంలో జరిగిన కేబినెట్ సమావేశంలో మున్సిపల్ ఎన్నికలకు ఆమోదం తెలపడం సమంజసం కాదన్నారు. కోర్టు అడ్డంకులు, కేంద్రంలో బీసీ బిల్లులు పెండింగ్?లో ఉన్నాయన్న కారణాలు, గ్రామీణాభివృద్ధికి రావాల్సిన రూ.3 వేల కోట్ల నిధులు నిలిచిపోతాయన్న వాదనలను కుంటి సాకులుగా పేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఈ నిర్ణయం తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం, పంచాయతీ ఎన్నికల్లో కేవలం 17 శాతం మాత్రమే ఇవ్వడం, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో 31.4 శాతం వరకే పరిమితం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష పార్టీలు ఏకమై పోరాటం చేయాలని బీసీ నేతలు కోరారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న మాటను ఆచరణలో పెట్టాలని, రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయ విధానంలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలయ్యే వరకు ఎలాంటి స్థానిక ఎన్నికలు నిర్వహించవద్దని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయండి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**ధర్మారం జనవరి19(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రెండు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా నిర్వహించే ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సమ్మక్క--సారలమ్మ వనదేవతల జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతోందని తెలిపారు. జాతర నిర్వహణలో భక్తుల భద్రత,సౌకర్యాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జాతర సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా,తాగునీటి కొరత లేకుండా బోరుబావులు,తాత్కాలిక నీటి ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా,శుభ్రత నిర్వహణకు ప్రత్యేక చర్యలు, రవాణా సౌకర్యాల మెరుగుదలతో పాటు వైద్య శిబిరాల ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి సమ్మక్క--సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జాతర పనుల సమీక్ష సమావేశంలో పాల్గొని,వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి శాఖ తమ బాధ్యతలను స్పష్టంగా నిర్వర్తిస్తూ, జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ మండలంలో సుమారు 8 గ్రామాల్లో సమ్మక్క--సారలమ్మ అమ్మవార్ల జాతరలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నరేందర్,డిపిఓ వీరబుచ్చయ్య,తహసిల్దార్ డి. శ్రీనివాస్,ఎంపీడీవోవి. సుమలత,ఎంపిఓ రమేష్,ఏఎంసీ చైర్మన్ రుప్ల నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి

**- కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరీంనగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్?చార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. సోమవారం నగరంలోని 10వ డివిజన్?లో కట్టరాంపూర్ నుంచి కోతిరాంపూర్ వరకు రూ.కోటి వ్యయంతో చేపట్టిన హెచ్?డీపీఈ వాటర్ పైప్?లైన్ పనులను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్?తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. నగర అభివృద్ధికి ఇప్పటికే రూ.30 కోట్ల నిధులు మంజూరయ్యాయని, మరో రూ.50 కోట్లు త్వరలో మంజూరు చేయిస్తామని తెలిపారు. పెండింగ్ బిల్లులు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ




**ఎల్లారెడ్డిపేట, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి పేట మండలంలోని దోమాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు దోమల ట్రాక్టర్ యూనియన్ వారు రూ.30 వేల విలువగల సౌండ్ సిస్టంను అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలకు స్పందించిన ట్రాక్టర్ యజమానులకు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు త్రిష ఎంపిక



**ధర్మారం,జనవరి18(ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న జైనపురం త్రిష జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు నారాయణపేట జిల్లాలో కోస్గి గ్రామంలో 7 నుండి 9 వరకు నవంబర్ నెలలో జరిగాయి. ఈ పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి త్రిష జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనది. జాతీయ స్థాయి పోటీలు గుజరాత్ రాష్ట్రంలోని సోమనాథ్ లో ఈనెల 19 నుండి 23 వరకు జరిగే 69వ ఎస్జిఎఫ్ అండర్ 19హ్యాండ్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు తరపున పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా త్రిషను ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకాని కొమురయ్య, మేకల సంజీవ్ రావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్

**కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు**

**కరీంనగర్ టౌన్, జనవరి 19( ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల వేళ బీఆరచవతీతీచస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో బీఆరచవతీతీచస్ మాజీ కార్పొరేటర్లు గూడూరి శారద--మురళి (56వ డివిజన్), పెద్దపల్లి రజని--రవీందర్ (45వ డివిజన్)లకు వెలిచాల రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించి మేయర్ పీఠాన్ని దక్కించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరికలు పెరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్?లో చేరిన మాజీ కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానాలపై నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం కప్ నిర్వహణపై సమీక్ష సమావేశం




**కరీంనగర్ టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** సీఎం కప్ పోటీల నిర్వహణను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్?లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తనజీ వాకడే అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కప్ పోటీలను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ పవన్ కుమార్, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఎస్?జీఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఎస్?జీఎఫ్ సెక్రటరీలు, పీడీలు, కోచ్?లు పాల్గొన్నారు.

## బిక్షాటన చేస్తున్న వారికి కౌన్సిలింగ్



**వేములవాడ, జనవరి 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ రాజన్న, భీమన్న, బద్ది పోచమ్మ ఆలయాల పరిసరాల్లో బిక్షాటన చేస్తున్న యాచకులు, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్జెండర్ వ్యక్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ రాజ్యం, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, టౌన్ సీఐ వీరప్రసాద్, ఎంఆర్వో ప్రకాశ్ రావు సహా సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ మన్మయ సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం

**కొనరావుపేట: జనవరి.19(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో విశ్వకర్మ మన్మయ సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సర్పంచ్ మిరియాల్ కార్ బాలాజీ, ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్, వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఐక్యతతో పని చేసి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు, నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘ అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెలిశాల వెంకటస్వామి ఉపాధ్యక్షులు వెలిశాల రామస్వామి లు ఉన్నారు.




## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఎన్నికపై హర్షం

**- యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్ టౌన్, జనవరి 19( ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు తెలిపారు. సామాన్య కార్యకర్త నుంచి అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి జాతీయ అధ్యక్షుడిగా ఎదగడం బీజేపీలో ప్రతి కార్యకర్తకు అవకాశాలు ఉన్నాయని నిరూపిస్తుందని అన్నారు. యువకులకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీగా బీజేపీ నిలిచిందని పేర్కొన్నారు. నితిన్ నబీన్ గారి నాయకత్వంలో బీజేపీ దేశవ్యాప్తంగా ఘన విజయాలు సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

**- నోడల్ ఆఫీసర్ కొమ్మిడి లక్ష్మన్న**



**బుగ్గారం జనవరి 19(ప్రజాజ్యోతి):** విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా ఇన్?స్పెక్షన్ టీం నోడల్ ఆఫీసర్ కొమ్మిడి లక్ష్మన్న సూచించారు. మండలంలోని గోపులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా ప్యానల్ ఇన్?స్పెక్షన్ బృందం సోమవారం పరిశీలించింది. ప్యానల్ ఇన్?స్పెక్షన్?లో భాగంగా పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన స్థాయి, రికార్డుల నిర్వహణ, మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తదితర అంశాలను పరిశీలించారు. తరగతి గదుల్లో బోధన విధానాన్ని విషయ నిపుణులు పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కొమ్మిడి లక్ష్మన్న మాట్లాడుతూ, మిడ్ లైన్ టెస్ట్ నుంచి ఎండ్ లైన్ టెస్ట్ వరకు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, స్లిప్ టెస్టుల ద్వారా వారి సామర్థ్యాన్ని అంచనా వేసి, ఫలితాల ఆధారంగా గ్రూపులుగా విభజించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా 'సి' గ్రేడ్ విద్యార్థుల సామర్థ్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, బృంద సభ్యులు శ్రీనివాసరావు, రవీందర్, శ్రీధర్, ధర్మేందర్, లక్ష్మీ రామ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, సీఆర్పీ పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాజిక హితాలు, చైతన్య గీతాలే వేమన పద్యాలు

**- విక్కుర్తి లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయుడు**

**వేములవాడ, జనవరి 19 (ప్రజాజ్యోతి):** ప్రజాకవి, తాత్వికవేత్త యోగి వేమన జయంతిని పురస్కరించుకుని వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేమన పద్యాల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వేమన మూఢనమ్మకాలు, కులవ్యవస్థ, సామాజిక అసమానతలను తన సరళమైన ఆటవెలది పద్యాల ద్వారా ఖండించిన సామాజిక సంస్కర్త అని అన్నారు. ప్రజల భాషలో జీవన సత్యాలు, నైతిక విలువలను బోధించిన వేమన పద్యాలు నేటికీ ప్రజలను చైతన్యపరుస్తూనే ఉన్నాయని తెలిపారు. వేమన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి 19న అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చొప్పదండి ,జనవరి 19 (ప్రజాజ్యోతి):** కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండిలోని ఒక ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించి మహిళలను వ్యాపారులను చేస్తున్నామని అన్నారు. పట్టణంలోని 299 మహిళా స్వయం సహాయక సంఘాలకు 1 కోటి 23 లక్షల 52 వేల 65 రూపాయల చెక్కును పంపిణీ చేశారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప రాణి, మెప్మా టిఎంసి అనిత, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు



**వీణవంక, జనవరి 19 ( ప్రజాజ్యోతి ):** వీణవంక మండలంలోని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి తో పాటు 7వ నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 6వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం మిగిలిన తరగతుల విద్యార్థులకు పరీక్ష ఉంటుందని వెల్లడించారు. 6వ తరగతిలో మొత్తం 100 సీట్లు ఉండగా, 7వ నుంచి 10వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పరీక్ష కేంద్రం ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ఘన్ముక్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

# వేములవాడ పట్టణంలో మహిళా సంఘాలకువడ్డీలేనిరుణాలు,ఇందిరమ్మ చీరలు పంపిణీ




**వేములవాడ, జనవరి, 19: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లోని, ఎస్, ఎస్, ఆర్, ఫంక్షన్ హాలు నందు, వేములవాడపట్టణంలోనిమహిళా సంఘములు సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్. వేములవాడ పట్టణంలో 871 మహిళా సంఘాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.. మహిళలకు కొనుగులు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సంవత్సరంలో సుమారు 20 వేల కోట్లు వెచ్చించారు .నేడు 1 కోటి 46 లక్షల రూపాయల మహిళాకి వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నారు.. ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు. గ్రామాల్లో మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిర గాంధీ గరీబీ హటావో నినాదంతో పేద ప్రజలకు అండగా ఉన్నారు. గతంలో ఇచ్చిన బతుకమ్మ చీరలాల కాకుండా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నాం.

# అల్ఫోర్స్ గర్ల్స్ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థినులకు జిల్లా సెషన్స్ కోర్టులో అవగాహన కార్యక్రమం



**కరీంనగర్ టౌన్ జనవరి 19 (ప్రజా జ్యోతి ):** వావిలపల్లిలోని అల్ఫోర్స్ గర్ల్స్ ఈ--టెక్నో పాఠశాల 8వ తరగతి విద్యార్థినులు న్యాయవ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన పొందేందుకు భాగంగా జిల్లా సెషన్స్ కోర్టును ఫీల్డ్ ట్రిప్‌గా సందర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ వాణి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో రెండవ అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి ( సెకండ్ అడిషనల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ), కరీంనగర్ వెంకట సత్య రాజు కిరణ్ విద్యార్థినులకు కోర్టు విధానాలు, న్యాయ ప్రక్రియలు, కేసుల విచారణ విధానం, న్యాయస్థానాల ప్రాముఖ్యత వంటి అంశాలపై సవివరంగా వివరణ ఇచ్చారు. విద్యార్థినులు అడిగిన వివిధ ప్రశ్నలకు న్యాయమూర్తి ఓర్పుతో సమాధానాలు ఇవ్వడంతో పాటు, చట్టంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని, న్యాయవ్యవస్థలో పౌరుల పాత్రను స్పష్టంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థినుల్లో చట్టశీపట్ల గౌరవం, న్యాయస్ఫూర్తి మరియు బాధ్యతాభావాన్ని పెంపొందించిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కోర్టు సందర్శన కార్యక్రమం విద్యార్థినులకు విద్యాపరంగా ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజ్ఞానాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

# పేద మహిళలకు కుట్టు శిక్షణ



**కరీంనగర్ టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** నగరంలోని పేద మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర ఐ ఎం ఏ మహిళా విభాగం కన్వీనర్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఝాన్సీ న్యాక్ సంయుక్త ఆధ్వర్యంలో కుట్టు శిక్షణను అందజేస్తున్నారు. శిక్షణను పేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఝాన్సీ తెలిపారు. డాక్టర్ ఝాన్సీ శిక్షణ పొందుతున్న మహిళలతో మహిళలతో మాట్లాడారు. శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ నైపుణ్యం పెంపొందించుకుంటే మార్కెట్లో మంచి వ్యాపార అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో న్యాక్ శిక్షణ అధికారులు, వైద్యులు ,మహిళలు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని శవం లభ్యం



**చొప్పదండి, జనవరి 19 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రేవెల్లి గ్రామ శివారు ప్రాంతంలో గల ఎస్సారెస్పీ కెనాల్ లో సోమవారం గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైందని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. వయసు సుమారు 40- 45 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు, తెలుపు శరీర రంగు, ఒంటిపై మెరూన్ రంగు టీ షర్ట్ , నలుపు రంగు ప్యాంట్ , కుడిచేది భాగంలో సిహెచ్.స్వాతి అని పచ్చబొట్టు ఉంది. జేబులో లభించిన చీటీ ప్రకారం చెన్న సురేష్, బాల్కొండ వాసి గా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# న్యూట్రిషన్ ఫుడ్ పంపిణి చేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు



**కరీంనగర్ టౌన్, జనవరి 19( ప్రజాజ్యోతి):** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో టీబీ వ్యాధితో బాధపడుతున్న 20 మంది పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్లనుగురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి పేషెంట్?కు ఆరు రకాల పోషకాహార పదార్థాలతో కూడిన ఫుడ్ బాస్కెట్?తో పాటు 30 గుడ్లను అందజేశారు. టీబీ బాధితుల ఆరోగ్యాభివృద్ధికి పోషకాహారం ఎంతో కీలకమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని రెడ్ క్రాస్ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి, ట్రెజరర్ పొరెడ్డి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు. అలాగే జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, ఎలగందుల మున్నిందర్, దోమకొండ కృష్ణమూర్తి, టీబీ హాస్పిటల్ డాక్టర్, ఇన్?చార్జ్ అశోక్?తో పాటు రెడ్ క్రాస్ సిబ్బంది హాజరయ్యారు.

# రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 19 ( ప్రజాజ్యోతి):** తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వర డిగ్రీ,పీజీ కళాశాలలో రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి సోమవారం ౖప్రా ం ం బి, ం చా ం . ఎన చవతీతీచర చవతీతీచర్ కళాశాల తెలుగు విభాగం సహకారంతో సహకారంతో సోమ, మంగళవారాల్లో ఈ కార్టూన్ల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలకు చెందిన వివిధ కార్టూనిస్టుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. యువతను కార్టూనిస్టులుగా ప్రోత్సహించాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కార్టూనిస్టులు పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, రిప్రెజెంటివ్ పర్సన్ కళ్యాణం శ్రీనివాస్, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, తెలుగు విభాగం అధ్యాపకులు, కార్టూనిస్టులు పాల్గొన్నారు.

# గెలుపే గుర్రాలకే పార్టీ టికెట్లు

**మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై పార్టీల వ్యూహాత్మక కసరత్తు**

**పార్టీ టికెట్ల కోసం పోటాపోటీగా ఆశావాహుల లాబీయింగ్**

**కోరుట్ల ,జనవరి 19 ప్రజాజ్యోతి:**

మున్సిపల్ ఎన్నికల సమీక్ష ప్రారంభమైన నేపథ్యంలో కోరుట్ల పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఈసారి ఎన్నికల్లో ప్రయోగాలు వద్దని, గెలిచే అవకాశాలు ఉన్న గుర్రాలకు మాత్రమే టికెట్లు ఇవ్వాలనే దిశగా ప్రధాన రాజకీయ పార్టీలు అడుగులు వేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గత ఎన్నికల ఫలితాలు, వార్డు వారీ ఓటింగ్ సరళి, కుల సమీకరణలు, గ్రౌండ్ లెవెల్ ఫీడ్?బ్యాక్, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటూ పార్టీల అధిష్ఠానాలు అభ్యర్థుల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ఈసారి ఒక్కో వార్డు మీద ప్రత్యేక సర్వేలు, స్థానిక నేతల అభిప్రాయాలు, కార్యకర్తల సూచనలు ఆధారంగా తుది నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. కోరుట్లలో గతంలో గెలిచిన కౌన్సిలర్లు, ప్రజల్లో గుర్తింపు ఉన్న నేతలు, సంక్షేమ పథకాల అమలులో చురుకుగా వ్యవహరించిన అభ్యర్థులకు మళ్లీ టికెట్లు ఖాయం అన్న చర్చ వినిపిస్తోంది. అదే సమయంలో కొత్త ముఖాలు, రాజకీయ అనుభవం తక్కువగా ఉన్న ఆశావహులకు ఈసారి నిరాశ తప్పదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యక్తమవుతోంది. వార్డు రిజర్వేషన్ల మార్పులు కొందరు సీనియర్ నేతలకు షాక్ ఇవ్వగా, మరికొందరికి అదృష్టంగా మారాయి. మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల నేపథ్యంలో పార్టీల్లో అంతర్గత పోటీ మరింత పెరిగింది. కొన్ని వార్డుల్లో టికెట్ కోసం ఒకరికొకరు పోటీగా లాబీయింగ్ చేయడం, అధిష్ఠానాల చుట్టూ తిరగడం జోరుగా సాగుతోంది. ఈసారి డబ్బు ఖర్చు చేసే సామర్థ్యాన్ని కంటే ప్రజల్లో ఉన్న స్వీకారం, గెలిచే సామర్థ్యానికే పార్టీల పెద్దపీట వేస్తున్నట్లు సమాచారం. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులకు మరో అవకాశం ఇవ్వాలనే ఆలోచన కూడా కొన్ని పార్టీల్లో ఉందని తెలిసింది. ప్రధాన పార్టీలన్నీ కోరుట్లను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. అధికార పార్టీగా కాంగ్రెస్ తన పట్టు నిలుపుకోవడంపై దృష్టి పెట్టగా, బీజేపీ పట్టణ ఓటును పూర్తిగా ఆకర్షించేందుకు కొత్త వ్యూహాలు రచిస్తోంది. బీఆరవతీతీచస్ కూడా స్థానిక అసంతృప్తిని క్యాష్ చేసుకునే ప్రయత్నాల్లో ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.టికెట్ల ప్రకటన వరకు కోరుట్ల రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే అవకాశం ఉంది. ఎవరికీ టికెట్ వస్తుందో, ఎవరి ఆశలు ఆవిరి అవుతాయో అన్న ఉత్కంఠతో ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఒక విషయం మాత్రం స్పష్టంగా ఈసారి కోరుట్లలో గెలుపు గుర్రాలకే టికెట్లు ఖాయం.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**కథలాపూర్, జనవరి 19(ప్రజాజ్యోతి):**

కథలాపూర్ మండలం సిరికొండలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల భాజపా అధ్యక్షులు మల్యాల మారుతి సహకారంతో పదో తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా శ్రమిస్తే కష్టానికి తగ్గ ఫలితం వస్తుందని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు వనతడుపుల రవి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, నాయకులు గాందారి శ్రీనివాస్, రవిందర్, శ్రీనివాస్, శేఖర్, ప్రతాప్, శ్రీధర్, ప్రమోద్, వీరేందర్, వెంకటేష్, శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను సందర్శించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 19 (ప్రజాజ్యోతి):**



ప్రత్యేక అధికారులు జిల్లాలోని ప్రతి పాఠశాలను సందర్శించి అక్కడి మౌలిక వసతులు సహా పలు అంశాలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమానంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు జిల్లాలోని ప్రతి పాఠశాలను ప్రత్యేక అధికారులు సందర్శించాలని ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ప్రత్యేక తరగతులు, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు, విటమిన్ గార్డెన్ నిర్వహణ, ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు వినియోగిస్తున్నది లేనిది పరిశీలించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేయాలని ఆదేశించారు. టాయిలెట్, తాగునీరు తదితర మౌలిక వసతులను పరిశీలించి ఏవైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వర్షపు నీటిని ఒడిసిపట్టే నిర్మాణాలు ఎక్కడెక్కడ జరిగాయో వాటికి సంబంధించిన ఫోటోలను జిపిఎస్ ద్వారా నిర్దిష్ట వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున సిలబస్ పూర్తి చేయాలని, నిర్దిష్టమైన పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. విటమిన్ గార్డెన్ల నిర్వహణ, సాయంకాలం తరగతులను ప్రత్యేక అధికారులు పరిశీలించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఐదు క్లబ్బులు ఏర్పాటు చేశామని, వాటి పనితీరును తెలుసుకోవాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.**'ప్రజావాణి' కి 250 దరఖాస్తులు:**ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. మొత్తం 250 దరఖాస్తులు వచ్చాయి.

# కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు వెంటనే భారతరత్న ప్రకటించాలి

**టీడీపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్**

**కోరుట్ల,జనవరి 19 ప్రజాజ్యోతి:**




కీర్తిశేషులు నందమూరి తారకరామారావుకు వెంటనే భారతరత్న బిరుదు ప్రకటించాలని కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్, ఎన్టీఆర్ జిల్లా అభిమాన సంఘ అధ్యక్షులు మానుక ప్రవీణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ 31,వ వర్ధంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..కీర్తిశేషులు ఎన్టీ రామారావు తెలుగు చలన చరిత్రలో, రాజకీయ రంగంలో ఒక చరిత్ర సృష్టించి ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న వ్యక్తి అని కొనియాడారు. కేవలం పార్టీ స్థాపించిన కేవలం 09 నెలల వ్యవధిలోని అధికారం చేపట్టి ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న ఘనత ఎన్టీఆర్ కు దక్కిందని,అలాగే చలనచిత్ర పరిశ్రమలలో ఎన్నో పాత్రలకు జీవం పోసి రాముడు, శ్రీకృష్ణుడు, రావణ పాత్రలు పోషించి ఇటు రాజకీయ రంగంలోనూ అలాగే రెండు రూపాయలకి కిలో బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, జనత వస్త్రాలు, పక్కా గృహ నిర్మాణ పథకం, మండలిక వ్యవస్థ, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు రైతులకు స్లాబుపై కరెంటు, బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్స్ ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తెలుగు ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని అలాగే కేంద్రంలో కూడా నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా చరిత్ర సృష్టించి కేంద్ర ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసిన ఘనత మన ఎన్టీఆర్ దేనని, కాబట్టి ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్రం వెంటనే ఎన్టీఆర్ కు భారతరత్న బిరుదును ప్రకటించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పోడేటి రమేష్ గౌడ్, రహీం, ఎండి రఫీ యుద్దీన్, కొక్కుల మహదేవ్, ఎనుగందుల శ్రీనివాస్, పాతర్ల విజయ్ కుమార్, బాదం మోహన్, ఎల్ అంజయ్య, రమేష్,అలాగే తెలుగు మహిళా నాయకురాలు, మైనార్టీ నాయకురాలు రజియా బేగం, మిశ్రా కౌసర్, సాజిదా పర్వీన్, రాణి, కమల, రుచిత, తెలుగు యువత నాయకులు నదీమ్, సుల్తాన్, సిద్ధార్థ, భాను తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బీర్?పూర్, జనవరి 19 (ప్రజాజ్యోతి):**



బీర్?పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన 30 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ.30.03 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అలాగే సీఎంఆరవతీతీచఫ్ ద్వారా 5 మంది లబ్ధిదారులకు రూ.2 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కోరుట్ల 18వ వార్డులో మార్పు సంకేతం

**- సేవా సంకల్పంతో ప్రజల మధ్యకు అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్**

**- ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారమే నా లక్ష్యం మీ మద్దతే నా బలం**



**కోరుట్ల,జనవరి 19 (ప్రజాజ్యోతి):** కోరుట్ల పట్టణ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. 18వ వార్డులో ప్రజల నిత్య సమస్యలకు పరిష్కారం చూపాలనే దృఢ సంకల్పంతో అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ రాజకీయ రంగంలోకి అడుగుపెట్టడం స్థానికంగా విశేష చర్చకు దారితీస్తోంది. న్యాయవృత్తిలో తనదైన ముద్ర వేసుకున్న ఆయన, ప్రజాసేవే తన లక్ష్యమని స్పష్టంగా ప్రకటించడంతో వార్డులో ఆశాభావం వెల్లివిరుస్తోంది.నిత్యం ఎదురయ్యే తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, శిథిలమైన రోడ్లు, పారిశుద్ధ్య లోపాలు, ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం, పేదల హక్కులపై అవగాహన లేకపోవడం వంటి సమస్యలు 18వ వార్డులో తీవ్రంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యలన్నింటినీ అధ్యయనం చేసి, చట్టబద్ధంగా వ్యవస్థాపకంగా శాశ్వత పరిష్కారాలు అందించడమే తన ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ మాట్లాడుతూ,ప్రజల వద్దకు వచ్చి వాగ్దానాలు చేసి వెళ్లిపోవడం కాదు సమస్యను వేరుతో సహా పరిష్కరించడమే నా ఆశయం. న్యాయవాదిగా నాకు ఉన్న అనుభవం, పరిజ్ఞానం ప్రజల హక్కుల పరిరక్షణకు ఉపయోగపడాలిఅని అన్నారు.న్యాయపరమైన అవగాహన లోపంతో అనేక కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నాయని, అలాంటి వారికి దారి చూపడమే తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. భూ సమస్యలు, సర్టిఫికెట్లు, పెన్షన్లు, గృహ పథకాలు, సంక్షేమ పథకాల విషయంలో ప్రజలకు న్యాయం జరిగేలా పోరాడతానని హామీ ఇచ్చారు వార్డులో యువతకు ఉపాధి అవకాశాలపై మార్గనిర్దేశం, మహిళల భద్రత, వృద్ధుల సంక్షేమం, పేద కుటుంబాలకు న్యాయ సహాయం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని తెలిపారు.ప్రజల సమస్యలే నా రాజకీయ అజెండా ప్రజల నమ్మకమే నా అసలైన సంపదఅని ఆయన పేర్కొన్నారు.ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ సేవా దృక్పథాన్ని స్థానికులు ప్రశంసిస్తున్నారు. సమస్యలపై స్పష్టమైన అవగాహన, పరిష్కారాలపై స్పష్టమైన దృక్పథం కలిగిన వ్యక్తి కావడంతో 18వ వార్డులో ఆయనపై విశ్వాసం పెరుగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు మాటలకే పరిమితమైన నాయకత్వానికి భిన్నంగా, పనిచేసే నాయకుడు అవసరమన్న భావన ప్రజల్లో బలపడుతోంది.రానున్న రోజుల్లో కోరుట్ల పట్టణ రాజకీయాల్లో 18వ వార్డు కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అడ్వకేట్ మహమ్మద్ ఫసియుద్దీన్ ముందుకొచ్చిన ఈ సేవా సంకల్పం, ప్రజల మద్దతుతో బలపడితే, వార్డు అభివృద్ధికి ఒక కొత్త అధ్యాయం ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సూరారంలో గ్రామ సభ నిర్వహణ


**పలు అభివృద్ధి పనులు చర్చించిన పంచాయతీ పాలకవర్గం**

**ఎండపల్లి, జనవరి 19 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని,సూరారంలో గ్రామ సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది, గ్రామాభివృద్ధిలో భాగంగా పలు అంశాలైన ,వీధి దీపాలు అమర్చడం,మురికి కాలువలు శుభ్రం చేయాలని బ్లీచింగ్, దోమల మందు పిచికారి,మహిళా సంఘం భవనం కొరకు స్థలం కేటాయింపు లాంటి,పలు అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెల్పూరి రవీందర్,వార్డు సభ్యులు చెల్పూరి నీరజ ,పంచాయతీ కార్యదర్శి మహేందర్, కొంగల రామ్ రెడ్డి రెడ్డి, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ సారక్క, మహిళా సంఘాల ప్రతినిధి శ్యామల,మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్ రాజలక్ష్మి , ఉపాధిహామీ సహాయకురాలు సరిత,గణేష్,సంతోష్, రాజేష్ ,విష్ణు, మహిళలు యువత పాల్గొన్నారు,



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్లప్రతినిధి, జనవరి 19 (ప్రజాజ్యోతి):** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయాలని ఇన్?చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్?లో వేడుకలు నిర్వహించనున్నందున గ్రౌండ్, దయాస్‌ను పూల అలంకరణతో సిద్ధం చేయాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి--సంక్షేమ పథకాల స్టాళ్లు, శకటాల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యుత్, వైద్య, పారిశుధ్య ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలని, విద్యార్థులకు త్రాగునీరు, జాతీయ భావం పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై మామిడి ఫ్రూట్ కవర్లు

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి**



**జగిత్యాల , జనవరి 19 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని మామిడి రైతులకు తెలంగాణ ప్రభుత్వం సమీకృత ఉద్యాన మిషన్ పథకం కింద 50 శాతం సబ్సిడీపై ఫ్రూట్ కవర్లు అందజేయనున్నట్లు ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.నిమ్మకాయ సైజు దశలో కాయలకు ఫ్రూట్ కవర్లు అమర్చితే పండు ఈగ, మంగు తామర పురుగు వంటి తెగుళ్లతో పాటు వాతావరణ ప్రభావాల నుంచి రక్షణ లభించి, కాయ నాణ్యత, సైజు, రంగు మెరుగుపడి మంచి ధర వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఒక్కో ఎకరానికి సుమారు 8 వేల ఫ్రూట్ కవర్లు అవసరమవుతాయని, ఒక్కో కవర్?కు రూ.1.25 చొప్పున మొత్తం రూ.10 వేల సబ్సిడీ అందజేస్తారని తెలిపారు.వివరాల కోసం రైతులు ఉద్యాన అధికారి అర్చన (8977714042), ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ (8309145109)లను సంప్రదించాలని సూచించారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**





**జగిత్యాల టౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి):**జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు సానుకూలంగా స్పందించి పెండింగ్ లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 వినతులు అందాయని, వాటిపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్?తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ



**కాల్వశ్రీరాం పూర్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్?లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి ఆవిష్కరించారు. క్యాలెండర్లలో ప్రజా జ్యోతి క్యాలెండర్?తో మరోటి సాటి రాదు అని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో విలేఖరి దుర్గం మల్లేష్, ఏపీవో మంజుల, ఏపిఎం లవ్ కుమార్, సూపరింటెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, సెక్రటరీలు మహేందర్ రెడ్డి, శంకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల సమక్షంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**-- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్లప్రతినిధి, జనవరి 17 (ప్రజాజ్యోతి):** జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్లు పారదర్శకంగా ఖరారు చేయబడ్డాయి.ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, సీపెక్ జనాభా వివరాలు, జీఓ నంబర్ 9, 14ను అనుసరించి ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా, మహిళలకు కేటాయింపులు లాటరీ పద్ధతిలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి యూనిట్లు



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 19 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద ఇద్దరు ట్రాన్స్?జెండర్లకు రెండు యూనిట్లు మంజూరు చేయబడ్డాయి. అదనపు కలెక్టర్ ప్రతి లబ్ధిదారుకు రూ.1,50,000 లోన్లు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా ట్రాన్స్?జెండర్లు స్వయం ఉపాధి సాధించి సమాజంలో గౌరవంగా జీవించగలరో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లా సంక్షేమ శాఖ, సూపర్?డెంట్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్‌కు ఘన సన్మానం

**మంథని, జనవరి 19 (ప్రజాజ్యోతి):** మంథని మండలం కన్నాల గ్రామ సర్పంచ్?గా ఎన్నికైన గుడిసె గట్టయ్య యాదవ్‌కు యాదవ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ది రమేష్ యాదవ్, తెలంగాణ బార్ కౌన్సిల్ కాంటెస్టెడ్ మెంబర్ పొన్నం రవీందర్ యాదవ్ ఘనంగా సన్మానించారు.గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేసి కన్నాల గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవ చేయాలని సూచించారు.



# దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ ఎంపికలు

**కరీంనగర్ టౌన్, జనవరి 19( ప్రజాజ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయంలోని క్రీడా ప్రాంగణంలో దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలకు ఎంపికలు జరిగాయి. జెఎస్ఎస్ అకాడమీ, మైసూరు వద్ద జనవరి 26 నుంచి ఫిబ్రవరి 4 వరకు పోటీలు జరుగనున్నాయి.ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ క్రీడాకారులకు శారీరక శ్రమ ద్వారా విశ్వవిద్యాలయానికి బహుమతులు తెచ్చుకోవాలని, నైపుణ్యాలను పెంపొందించుకుని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలను కూడా పొందవచ్చని సూచించారు.ప్రథమ బహుమతి వివేకానంద డిగ్రీ కళాశాలకు (కరీంనగర్), ద్వితీయ బహుమతి రామకృష్ణ డిగ్రీ కళాశాలకు (జగిత్యాల) ఇచ్చారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ, కోఆర్డినేటర్, పిడి, మరియు వివిధ కళాశాలల క్రికెట్ టీంలు పాల్గొన్నారు.




# అశ్వరావుపేటకు ఆయిల్ పామ్ సాగు సందర్శనకు జిల్లా రైతులు

**బస్ యాత్రను ప్రారంభించిన ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, జనవరి 19 (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచే లక్ష్యంతో అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ తోటలు, ఫ్యాక్టరీ సందర్శనకు రైతులను తరలించే బస్ యాత్రను ఇన్?చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు.జిల్లా సమీకృత కార్యాలయం నుంచి బోయినపల్లి, ఇల్లంతకుంట తదితర మండలాల నుంచి దాదాపు 50 మంది రైతులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆయిల్ పామ్ సాగు విధానం, లాభాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను వివిధ శాఖలు, పీఏసీఎస్?లకు కేటాయించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, ఉద్యానవన అధికారులు పాల్గొన్నారు.




# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- శాసనసభ్యుడు డా. సంజయ్ కుమార్**

**జగిత్యాలటౌన్, జనవరి 19 (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుడు డా. సంజయ్ కుమార్ 134 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 34 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మార్వో, పట్టణ నాయకులు, యూత్ నేతలు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# పట్టణాల్లో వడ్డీ లేని రుణాల పంపిణీ త్వరితగతిన పూర్తి చేయాలి




**పెద్దపల్లి జిల్లా, జనవరి 19 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు పట్టణ ప్రాంతాల మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క), జూ కె. రామకృష్ణా రావు మరియు ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఇందిరమ్మ చీరల పంపిణీపై మహిళల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. వడ్డీ లేని రుణాల పంపిణీ సందర్భంగా మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారి గుర్తింపు రేషన్ కార్డు ఆధారంగా నిర్ధారించాల్సిందిగా, పంపిణీలో ఎటువంటి రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనుమతించిన లొకేషన్‌లోనే ఇసుక తవ్వకాలు


## విచారణ బృందం నివేదిక




**కరీంనగర్ బ్యూరో, జనవరి 19 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు పరిధిలోని మానేరు వాగులో ఇసుక క్వారీకి అనుమతి పొంది ఇప్పలపల్లి గ్రామ పరిధిలో ఇసుక తోడుతున్నారన్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని విచారణకు ఆదేశించారు. ఈ కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం రేజింగ్ కాంట్రాక్టర్ చల్లూరు పరిధిలో అనుమతి తీసుకుని చల్లూరు పరిధిలోనే ఇసుక తవ్వకాలు జరిపారని, ఎక్కడా అక్రమ మైనింగ్ జరగలేదని విచారణ బృందం పేర్కొంది. డిజిపిఎస్ ద్వారా సర్వే చేయించగా అనుమతి ఉన్న లొకేషన్ లో మాత్రమే మైనింగ్ జరిగిన విషయం నిర్ధారణ అయిందని తెలిపింది. వ్యవసాయ బావులు, పైప్ లైన్, మోటార్లు తొలగించి దౌర్జన్యంగా ఇసుక తవ్వకాలు జరిపారన్న ఆరోపణలపై కూడా విచారణ బృందం క్షేత్రస్థాయిలో విచారించగా బావులకు ఎలాంటి అనుమతులూ లేవని, అవన్నీ నదిలోనే (రివర్ బెడ్)ఉన్నాయని, వాల్టా చట్టం ప్రకారం నదిలో బావుల తవ్వకాలకు అనుమతి లేదని విచారణ బృందం పేర్కొంది. అదేవిధంగా రేజింగ్ కాంట్రాక్టర్ ఇచ్చిన అనుమతి ప్రకారం మాత్రమే అనుమతించిన లొకేషన్లో అనుమతించిన లోతులోనే తవ్వకాలు జరపాలని, ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రూ.1.03 కోట్ల వడ్డీలేని రుణాల పంపిణీ

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు




**పెద్దపల్లిప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 1,03,67,848 వడ్డీలేని రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంక్ లింకేజీ లోన్లు, కొత్త సంఘాల ఏర్పాటు, ఉపాధి అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మహిళా సంఘాలు నష్టపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో బ్లాక్ స్పాట్స్ పరిశీలన- ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 19: (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు 'అరైవ్ -- అలైవ్' కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌ను అధికారులు పరిశీలించారు. పెద్దపల్లి పట్టణం, అప్పన్నపేట, గొల్లపల్లి--ఎక్స్ రోడ్, పెద్దపల్లి బస్టాండ్ ప్రాంతాల్లో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను విశ్లేషించేందుకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీ హెచ్.కే.ఆర్ హైవే అథారిటీ సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు దారితీస్తున్న అంశాలను అధ్యయనం చేసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు. రోడ్డు మార్కింగ్?లు, స్పీడ్ బ్రేకర్లు, సైన్?బోర్డులు, సరైన లైటింగ్ వంటి భద్రతా చర్యలను త్వరితగతిన అమలు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# ఆదర్శ పాఠశాల ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 19 (ప్రజాజ్యోతి):** 6వ నుంచి 10వ తరగతుల ఆదర్శ పాఠశాల ప్రవేశాల కోసం జనవరి 28 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్?లైన్ దరఖాస్తులు ట్రైజూం:'/వశ్రీఖఅస్త్రుఖఝఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 9న జరుగుతుంది. 6వ తరగతికి ప్రతి పాఠశాలలో 100 సీట్లు కేటాయించబడతాయన్నారు. ఓ సి విద్యార్థులు 200 రూపాయలు, బిసి, ఎస్ సి, ఎస్ టి/దివ్యాంగులు 125 రూపాయలు ఫీజుగా చెల్లించాలని తెలిపారు. మరిన్ని వివరాలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పొందవచ్చని పేర్కొన్నారు.

# పత్రిక రంగంలో బాలే శివప్రసాద్ సేవలు మరువలేనివి



**కాల్వ శ్రీరాంపూర్, జనవరి 19 (ప్రజా జ్యోతి):** పత్రిక రంగంలో సీనియర్ జర్నలిస్టు బాలే శివప్రసాద్ సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లె గ్రామానికి చెందిన బాలే శివప్రసాద్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరణి మణికంఠ, పైడిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం

**తిమ్మాపూర్ జనవరి 19 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి అలాగే మల్లాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఏడు రోజుల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా సోమవారం హరితహారం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిమ్మాపూర్ మండల సర్పంచ్?ల ఫోరం అధ్యక్షులు, మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ పొన్నం సునిత అనిల్ గౌడ్, ఉప సర్పంచ్ బూడిద కిషోర్,పంచాయతీ కార్యదర్శి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, గాయకులు కొండ రవి యాదవ్ హాజరయ్యారు. అలాగే గ్రామ పెద్దలు,యువకులు,వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య, అధ్యాపకులు సత్యనారాయణ, సుహాసిని మేడం, నీలిమ గారు, భారత నాస్తిక సమాజ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, స్కూల్ హెచ్?ఎం మోహన్ రావు సార్, స్కూల్ ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ రాజయ్య, పంచాయతీ సెక్రటరీ అమీర్ , వాగేశ్వరి కాలేజీ కామర్స్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ, హరిత కవచం అవసరం,భవిష్యత్ తరాల బాధ్యతపై ముఖ్య అతిథులు విలువైన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ చెన్నమల్ల చైతన్య నేతృత్వంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మద్యం సేవించి వాహనం నడిపితే కుటుంబ జీవితం నాశనం

### డ్రంక్ అండ్ డ్రైవింగ్ పై సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరిక



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి):** మద్యం సేవించి వాహనం నడపడం ఒక వ్యక్తినే కాకుండా అతని కుటుంబ జీవితాన్నే నాశనం చేస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. 'అరైవ్--అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి సెంటర్ బ్లాక్ స్పాట్ వద్ద రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవింగ్?పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం మత్తులో వాహనం నడిపితే జరిమానాలు, జైలు శిక్ష, లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్?బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనం నడపడం ప్రాణాంతకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ కుటుంబాల భద్రతను కాపాడాలని అధికారులు కోరారు.

# మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి,ఎంపీ బలరాం నాయక్



**నర్సంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి ) :** నర్సంపేట మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవం, సందర్భంగా పట్టణంలోని మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వడ్డీ లేని రుణాలు రూ.1 కోటి 61 లక్షల విలువైన చెక్కును మహిళా సంఘాలకు అందించారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకి చీరలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేడు 1 కోటి 61 లక్షల విలువైన వడ్డీని మహిళల ఖాతాల్లో నేటి నుండి జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ మహిళా ప్రభుత్వ ఆర్థిక సహకారం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు. ప్రతీ మహిళా ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించి ప్రభుత్వ రుణాల సహాయంతో ప్రతీ నెల ఎంతో కొంత సంపాదించుకోవాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే నర్సంపేట పట్టణ మహిళా సంఘాల సభ్యులకు 15 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,మెప్మా పీడీ రేణుక,మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్,మునిసిపల్ కమిషనర్ భాస్కర్,తహశీల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విబిజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీపై కాంగ్రెస్ ప్రచారం నమ్మొద్దు

### - డాక్టర్ జాడి రామరాజు నేత



**కన్నాయిగూడెం/ములుగు (ప్రజాజ్యోతి):** విబిజీ రామ్ జీ గ్రామీణ ఉపాధి హామీపై కాంగ్రెస్ ప్రచారం నమ్మొద్దని బిజేపి కిసాన్ మోర్చ అధ్యక్షుడు విబిజీ రామ్ జీ కార్యశాల కన్వీనర్ డాక్టర్ జాడి రామరాజు నేత అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలోబిజేపి కిసాన్ మోర్చ అధ్యక్షుడు విబిజీ రామ్ జీ కార్యశాల కన్వీనర్ డాక్టర్ జాడి రామ రాజు నేత ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాలకు ముఖ్యఅతిధిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ హాజరై మాట్లాడారు. మహాత్మ గాంధీ ఉపాధిహామీ పథకం పేరు మార్పుపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా 100 రోజులు పని కల్పించేది,కానీ వికసిత్ భరత్ ఉపాధి,జీవిక హామీ మిషన్(గ్రామీణ)ద్వారా బిజెపి ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తుందని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేరవేర్చలేక అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సింది పోయి ప్రజలను రెచ్చగొట్టి లబ్దిపొందాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తాగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యశాలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూక్య జవహర్ లాల్, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్,భర్తపురం నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్రాచారి, జాడి వెంకట్,నగరపు రమేష్, గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప, రాష్ట్ర నాయకుడు రాజు నాయక్,ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగ రాజు,ఏటూరునాగారం మండల అధ్యక్షుడు వినుకోల్ల చక్రవర్తి,కన్నాయిగూడెం మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క,గోవిందరావుపేట మండల అధ్యక్షుడు మార్క సతీష్, రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయమే గురువుల ఆనందం



**కాల్వ శ్రీరాంపూర్, జనవరి 19 (ప్రజా జ్యోతి):** చదువు నేర్చుకున్న విద్యార్థులు జీవితంలో ప్రయోజకులైతే, వారికి విద్యాబోధన చేసిన గురువుల ఆనందానికి అవధులు ఉండవని ఉపాధ్యాయులు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామ పాఠశాలలో 2004--05 సంవత్సరాల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం మండల కేంద్రంలోని కేజీఎన్ ఫంక్షన్ హాల్?లో ఘనంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు నార్ల వెంకన్న, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కప్ సన్నాహక సమావేశం

**తిమ్మాపూర్ జనవరి 19 ( ప్రజాజ్యోతి) :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ఎంపిడిఓ ప్రకటన లొ తెలుపుతూ తిమ్మాపూర్ మండలం తహసీల్దార్,ఎసచవతీతీచ అలాగే మండలంలోని అన్ని పాఠశాలల పీడీ/పిఇటీ లకు,మండలంలోని క్లస్టర్లకు ఇంచార్జ్ పీడీ లకు,అన్ని గ్రామాల కార్యదర్శులకు సీఎం కప్ సన్నాహక సమావేశం మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎం పి డి ఓ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని కావున ఆఫీసర్లు పాల్గొని విజయవంతం చేయగలరు కోరారు.

# గీతా మందిరంలో వార్షికోత్సవ పూజలు

**ఎల్లారెడ్డిపేట, జనవరి 19 (ప్రజా జ్యోతి):**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని శ్రీ గీతా మందిరంలో వార్షికోత్సవ పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, రాచర్ల రఘురాంశర్మ ఆధ్వర్యంలో శ్రీ గీత మందిర సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీ శత చండీయాగం నిర్వహిస్తున్నారు. సోమవారం మొదటి రోజు నగర సంకీర్తన, దేవత ఆహ్వానం, ప్రధాన కలశ పూజ, మండప దేవత ఆహ్వానం, ప్రత్యేక పూజలు, మంగళహారతి, తీర్థ ప్రసాద కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది భక్తులు పాల్గొన్నారు.

# బీ-ఫామ్ 'దడ' టికెట్ 'తంటా

### పెద్దపల్లిలో వేడెక్కిన రాజకీయం

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 19 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే పెద్దపల్లిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రిజర్వేషన్ల గండం గడిచినా ఇప్పుడు ఆశావహులను వెంటాడుతున్నది 'బీ-ఫామ్' దడ. ఏ డివిజన్?లో పార్టీ టికెట్ ఎవరికీ దక్కుతుందన్న ఉత్కంఠతో అభ్యర్థులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒక్కో డివిజన్?లో ముగ్గురు--నలుగురు ఆశావహులు పోటీ పడుతుండటంతో టికెట్ల కేటాయింపు పార్టీ నేతలకు కత్తిమీద సాములా మారింది. పార్టీ గుర్తుతో బరిలో దిగితేనే గెలుపు సులువని భావిస్తున్న ఆశావహులు పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ క్రమంలో విధేయత కంటే ఆర్థిక బలం, ప్రజల్లో పరపతి, సామాజిక సమీకరణాలే ప్రధానంగా మారుతున్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. టికెట్ దక్కని పక్షంలో అసమ్మతి రాగాలు వినిపించే అవకాశం ఉండటంతో పార్టీ పెద్దలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీ-ఫామ్ చేతికి వచ్చే వరకు ఈ రాజకీయ దడ తగ్గేలా లేదని పట్టణమంతా చర్చ జరుగుతోంది .